జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 20 | ఏప్రిల్, 2025 | పేజీలు 6





# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం**

**హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు నూతన భూ భారతి చట్టంలో చక్కని అవకాశం**

**కూసుమంచి మండల కేంద్రాల్లో తెలంగాణ భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ**

**కూసుమంచి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం ఇంచార్జ్ కలెక్టర్, కూసుమంచి మండలం పాలేరు లోని బీ.వి.ఆర్. కళ్యాణ మండపంలో తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్ట అమలుకు పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించుకుంటున్నట్లు అన్నారు. గత ధరణిలో లేని అనేక వెసులుబాటులను నూతన చట్టం భూ భారతిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ, భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాలకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం, భూములకు సంబంధించి -మిగతా 5లో

# భూ వివాదాల పరిష్కారానికే భూ భారతి చట్టం




**అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖ బలోపేతం**

**తిరుమలాయపాలెం మండల కేంద్రాల్లో తెలంగాణ భూ భారతి చట్టం-2025పై అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్**

6 లో

# నేడు మధిరలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరు**

**సిరిపురంలో చెక్ డ్యాం, ఐటి కళాశాల, జూనియర్ కళాశాల భవనాలకు శంకుస్థాపన**

**21న మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆది, సోమవారాల్లో ఖమ్మం జిల్లా, మధిర నియోజక వర్గంలో పర్యటిస్తారు. ఆదివారం మధిర మండలం లోని పలు గ్రామాల్లో రూ.7233 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సోమవారం ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలోహా మధిర పట్టణంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆదివారం హైదరాబాద్ ప్రజా భవన్ నుం చి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకుంటారు. సిరిపురం గ్రామంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికిన అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే విధంగా గ్రా మంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. 1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన తరువాత స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత - మిగతా 4లో

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, ధనసరి అనసూయ (సీతక్క)**

3 లో



# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

## జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకల పాటి విజయ నిర్మల శేషగిరి తోలి కలసి సన్నబియ్యం సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరంలో 42వ డివిజన్ లో సన్నబియ్యం లబ్ధిదారు కొప్పుల విజయలక్ష్మి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా పెద్దలందరూ కడుపు నిండా తినాలనే ఒక మంచి నిర్ణయంతో సన్నబియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టడం చరిత్రలో నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ.ఖాదర్ బాబా, ఆశ్రిఫ్, గౌస్ పాషా, సామద్, కుమ్మరినరేష్, మహబూబ్, గౌస్, షోకత్, మైబు, ముజైద్, అశోక్, నాగేంద్ర కుమార్, చక్రి, రషీద్, రమేష్, రాంబాబు, రాజీ, సురేష్, నిర్మల, పర్వీన్,నసీమ పాల్గొన్నారు.





# తండాలో పర్యటించిన తెలంగాణ గిరిజన సంఘం నేతలు

## సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

## అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలు తెలిపిన వీరభద్రం

## ఏప్రిల్ 23 పాలేరు నియోజకవర్గ గిరిజన సదస్సును జయప్రదం చేయండి

**కూసుమంచి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** గిరిజన తండాలో నేలకోన్న సమస్యలు పరిష్కారానికి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న పాలేరు నియోజకవర్గం స్థాయి గిరిజన సదస్సు కూసుమంచి లో జరుగుతున్న సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, కూసుమంచి మండల కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, హలవత్ నరసింహారావు , సంఘం సీనియర్ నాయకులు అలవాటు బాసు నాయక్, హలావత్ చాంప్లా నాయక్, ధరావత్ నాగేశ్వరరావు, మండల పరిధిలో గొరిల్లా పాడు తండా, బూర్రెనుగుట్ట తండా, గన్యా తండా, కోక్యా తండాలో విస్తృతంగా పర్యటించి గిరిజన ఎదుర్కొన్న సమస్యను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వివిధ తండాలో ముందు బజారులో తాగునీరు లేక అల్లాడుతున్నామని అక్కడ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు, పక్క ఇల్లు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నామని ఇప్పటివరకు ఎవరు కూడా ఏ ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయలేదని అక్కడి పేద గిరిజనులు తెలిపారు, తండాలలో చదువుకున్న గిరిజన బిడ్డలకు ప్రభుత్వాల వైపు నుంచి ఉద్యోగాలు ఉపాధి కల్పించకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని వారు తెలిపారు. గ్రామాల్లో మౌలికమైన సమస్యలు



పరిష్కారంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని సర్వేలో అనేక సమస్యలు వెలుగులో వచ్చాయని సంఘ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యల కోసం వచ్చిన గిరిజన సంఘ నాయకులను గ్రామస్తులు గిరిజన సాంస్కృతి సంప్రదాయాలతో తండాలో ఊరేగింపుగా ప్రదర్శన నిర్వహించారు, ఈనెల 23న జరుగు గిరిజన సదస్సుకు భారీ సంఖ్యలో కదిలి వస్తామని తండావాసులు తెలిపారని, నాయకులు ప్రకటించారు, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన తండాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, గిరిజన సబ్ ప్లాన్ నిధులు సక్రంగా ఖర్చు చేయడం లేదని విమర్శించారు, గిరిజన తండాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, జిల్లాలో గిరిజన సమగ్ర అభివృద్ధికి విద్య, ఉద్యోగ, ఉపాధి, కల్పించడానికి వెంటనే ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు, 23న కూసుమంచిలో జరుగు గిరిజన సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసరెడ్డి మృతి

## ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**కూసుమంచి, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి) :** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఒక మైనర్ బాలుడు గాయపడగా, ఆయన అదే రోజు చికిత్స పొంది క్షేమంగా ఇంటికి చేరుకున్నాడు. ఈ ఘటన కూసుమంచి మండల కేంద్రంలోని బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్ద పోచారం గ్రామానికి చెందిన నందిగామ శ్రీనివాస్ రెడ్డి అతని ద్విచక్ర వాహనంపై పోచారం వైపు వెళ్తుండగా, కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, జీళ్ల చెరువు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడికి స్వల్ప గాయాలైయ్యాయి. కాగా గుర్తించిన స్థానికులు కూసుమంచి లోని వజ్ర హాస్పటల్లో చికిత్స నిమిత్తం తరలించారు. శ్రీనివాస్ రెడ్డి పరిస్థితి



విషమించడంతో ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అరుణోదయ మెరిట్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**పెనుబల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్‌లో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు స్కూలు ప్రిన్సిపాల్ వివివి ప్రసాద్ రావు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమనలో పాఠశాల కరస్పాండెంట్లు శ్రీను, శంకర్ లు విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈకార్యక్రమంలో నూట పది మంది యుకేజి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డ్రెస్లలో తమ తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల కస్పాండెంట్లు శ్రీను, శంకర్ లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు పాఠశాలలో వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వి ప్రసాద్ రావు, బోడపట్ల శంకర్, శ్రీను నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ పి. నాగమణి సూచించారు. మండలం లోని పైనంపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాం ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆయా లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి బిల్లుల జారీలో అవుతవుకలు, పలు ఆస్పత్రిలో మూసివేత



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లుల జారీలో అవకతవకలు చేసిన ఆసుపత్రుల మూసివేత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఖమ్మం చికిత్సలు చేయించుకో కుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులలకు శ్రీ వినాయక హాస్పిటల్ శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్,న్యూ అమృత హాస్పిటల్,మేఘ శ్రీ హాస్పిటల్, బోనకల్,డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్,గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎం. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లు అన్నారు. శనివారం మంత్రులు, యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఇ. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1.85 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 73 వేల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1317 మంది రైతుల నుండి రూ. 24.66 కోట్ల విలువ గల 10628.760 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఇందులో 8,900 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అన్నారు. మే నెల చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నట్లు, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం తూకం పూర్తి కాగానే సమగ్ర వివరాలతో రైతులకు రసీదులు అందిస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మిల్లుల వద్ద కూడా ధాన్యం దిగుమతిలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ వివరించారు. ధాన్యం విక్రయించిన రైతులకు నిర్ణీత గడువులోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు టాబ్ ఎంట్రీలు చేయిస్తున్నామని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాలలో త్రాగునీటి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఇ జి. శేఖర్ రెడ్డి, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా సీనియర్ నాయకురాలు లింగమ్మ మృతి

### ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ నివాళి



**నెలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన ఐద్వా సీనియర్ నాయకురాలు కాంపాడు లింగమ్మ (75) శనివారం మరణించారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి సంఘం జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగమ్మ సిపిఐ(ఎం) సానుభూతిపరురాలుగా, ఐద్వా నాయకురాలుగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె మరణం సిపిఐ(ఎం)కు, ఐద్వా కమిటీకి తీరని లోటు అన్నారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సంఘం నాయకురాలు శ్యామలేటి పద్మ, నామవరపు పుణ్యవతి, ముత్తమ్మ, అలివేలు, నామవరపు రాములు, మందుల శ్రీను తదితరులు ఉన్నారు.

## వైకుంఠదామంలోనే ప్రాణాలు వదిలాడు

### ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** అందరూ చనిపోయిన తరువాత అక్కడికి వెళ్తారు... కానీ ఓ యువకుడు అక్కడ ఇంటికి శవమై వచ్చాడు... వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన భూక్యా మల్సూర్ (26) అనే యువకుడు కు గత ఆరేళ్ల క్రితం వివాహమైంది. రెండేళ్ల తరువాత వివిధ కారణాల వలన భార్యభర్తలు విడాకులు తీసుకున్నారు. ఆ తరువాత అతడు కు వివాహం కాలేదు. దీంతో జీవితం పై విరక్తి చెంది ... మద్యం కు బానిసైయ్యాడు. ఈ క్రమంలో శనివారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ శంకరపల్లి వాస్తవ్యులు ఉడతనేని మధుసూదనరావు-జ్యోతి శ్రీల కుమారుడు వికాస్ చౌదరి వివాహం, ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన బొప్పన ఖాదర్ బాబు-ఉమాజ్యోతిల కుమార్తె నాగప్రియతో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి సంతోషంగా దాంపత్య జీవితం సాగించాలని, అష్టైశ్వర్యాలు సుఖ, సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. వధూవరులకు ఉజ్జ్వల భవిష్యత్తు కోరుతూ హృదయపూర్వక వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పిండిప్రోలులో ఘనంగా పోషణ పక్వాడా పక్షోత్సవాలు

### చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ అంగన్వాడి సెంటర్లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు, సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు 1000 రోజుల ప్రణాళికను అవలించాలని తెలియజేశారు. వెయ్యి రోజుల ప్రణాళికను గురించి వివరిస్తూ గర్భ నిర్ధారణ అయిన కాలము నుంచి 1000 రోజులు క్రమం తప్పకుండా పౌష్టికారం తీసుకోవడం తల్లి ఆరోగ్యానికి, శిశువు ఆరోగ్యానికి ఎంతో ప్రాముఖ్యమైనదని, శిశు శారీరక అభివృద్ధికి, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, పిల్లలు మంచిగా చదువుకోవాలని, ఆటపాటల్లో ముందుండాలని కోరుకుంటాము పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఈ వెయ్యి రోజుల ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ అంగన్వాడిల పౌష్టికాహార సేవలను వినియోగించుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని, నేటి చిన్నారుల ఆరోగ్య ఎదుగుదలే భవిష్యత్తులో సమాజ ఆరోగ్య అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, ఏ సిడిపిఓ ఉదయశ్రీ, అంగన్వాడి సూపర్వైజర్స్ పెద్ద సావిత్రి, చిన్న సావిత్రి, గ్రామ మహిళా నాయకురాలు తాత జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ పప్పుల కవిత, సాలె విజయరాణి, గుర్రం మాధురి, పూజల కేతమ్మ, ఏఎన్ఎం సరోజిని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సైదమ్మ, కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

### చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దా దాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొద లగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.



# ప్రతీ దరఖాస్తుకు రశీదు ఇవ్వండి

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** రెవిన్యూ గ్రామ సభలో రైతులు అందించే ప్రతీ దరఖాస్తు కు రశీదు లు ఇవ్వాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ యం. రాజేశ్వరి అన్నారు. మండలం లోని మంగాపురంతండా, నేలకొండపల్లిలో శనివారం జరిగిన గ్రామ సభలను ఆమె తనిఖీ చేశారు. నేలకొండపల్లి లో 54, మంగాపురంతండా లో 223 దరఖాస్తులను రైతులు అందించారు. వీటి లో ఏ సమస్యలు ఎక్కువగా ఉన్నాయోనని పరిశీలించారు. రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెల్ప్ డెస్క్ లో రైతులకు సహాయం అందించాలని ఆదేశించారు. రైతులు ఇచ్చే, దరఖాస్తులను ఏ విధంగా నమోదు చేస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులకు గ్రామ సభల గురించి సందర్భంగా ఆమె మాట్లాడారు... రైతులకు గ్రామ సభల గురించి ప్రచారం చేయించాలని సూచించారు. గ్రామ సభ ముందు రోజే గ్రామంలో టమకా వేయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తప్రుజ్జుల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రైస్ మిల్లు బూడిదలో పడ్డ యువకుడు

### మంటలతో ఊడిన తోలు....తప్పిన ప్రమాదం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** ప్రమాదవశాత్తు రైస్ మిల్లు కి చెందిన బూడిదలో పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని ఓ రైస్ మిల్లు లో శనివారం ప్రమాదం జరిగింది. మిల్లులో బూడిద ను పక్కకు నెట్టేందుకు నేలకొండపల్లి కి చెందిన జెసీబీ ని పిలిపించారు. జెసీబీతో బూడిదను పక్కకు జరుపుతుండుగా... ప్రమాదవశాత్తు జేసీబీ డ్రైవర్ ఉపేందర్ బూడిదతో పడ్డాడు. మంటలు తట్టుకోలేక ఆరవటంతో స్థానిక హమాలీలు, మిల్లులో పని చేసే ఇతర కార్మికులు ఘటనా స్థలం కు చేరుకుని అతి కష్టంగా బయటకు తీశారు. అప్పటికే ఒంటి నిండా బొబ్బలు వచ్చి తోలు ఉడిపోతున్నాయి. వెంటనే మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. స్థానికులు సకాలంలో స్పందించటంతో ప్రమాదం తప్పింది. ఇదే మిల్లులోనే ఓ మహిళా కార్మికురాలు రెప్పపాటులో చావును తప్పించుకుంది. మిల్లు యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవటం వలనే ఇలాంటీ ప్రమాదాలు ్న జరుగుతున్నాయని...పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి మిల్లులో సౌకర్యాలపై సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మమత ఆసుపత్రి నందు తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు తో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మమత నందు అజయ్ కుమార్ ఇంటివద్ద పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి శుభాకాంక్షలు అందుకున్నారు. జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయుటకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అనంతం మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యలోనే అందర్నీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రతి సంవత్సరం నా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నాను అది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నా 59వ పుట్టినరోజు జరుపుకొని 60వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నానని ఇకనుండి నేను ఒక సీనియర్ నాయకుడిగా నా ప్రస్థానం కొనసాగుతుందని అందరు సీనియర్ నాయకులతో కలిసి పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వేసి ఘనంగా సత్కరించారు. యూత్ నాయకులు మాటేటి కిరణ్,మున్నా,చంటి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు మాజీ ఎమ్మెల్యే మదనలాల్,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఎస్ బి ఐ టి చైర్మన్ ఆర్ జె సి కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, సి డబ్ల్యూ సి చైర్మన్ భారతి రాణి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,జేఏసీ బిచ్చాల తిరుమలరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,కార్యదర్శి మెంతుల శ్రీశైలం,రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు,రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు మల్లాది వాసుదేవరావు,సాంబశివరావు,రామారావు, టీఎన్జీవో నాయకులు అఫ్జల్ హాసన్,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,పల్లా రాజశేఖర్,షకీనా మరియు పలువురు ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.







## నేడు మధిరలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి..)

సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకుంటారు. వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2000 లక్షల రూపాయలతో విస్తరిస్తున్నహా ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఏరియా బ్లాక్ కమిటీ నాయకులతో సమావేశం అవుతారు.

**ఈనెల 21న మెగా జాబ్ మేళా..**

మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం సర్వే నిర్వహించడానికి కొత్తగా నియమించబడిన వార్డ్ ఆఫీసర్లతో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మీటింగ్ ఏర్పాటు చేసి సర్వే ఎలా నిర్వహించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. దరఖాస్తుదారు పత్రాలను పరిశీలించడానికి వార్డ్ ఆఫీసర్లు కి ఒక వారం సమయం ఇవ్వడం జరిగింది ఈ వారంలో ఈ ప్రక్రియను పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అర్హత కలిగిన లబ్ధిదారులు కచ్చితంగా గుర్తించడం ద్వారా వారి ఆర్థిక మరియు అభివృద్ధికి ఈ పథకం సహాయపడుతుందని దీని ద్వారా అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు( EBC /EWS) యువతకు సాధికారత కల్పించడం రాజీవ్ వికాస పథకం లక్ష్యం అని వార్డ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ కమిషనర్ తెలియజేశారు.

## హైద్రాబాద్లో అంజని అరెస్ట్




**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ని హైద్రాబాద్ లోని అఫ్జల్గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోనియాగాంధీ, రాహుల్గాంధీ లపై అన్యాయంగా చార్జీషీట్ వేయటాన్ని నిరసిస్తూ ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా లో పలువురు ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ సందర్భంగా అంజని మాట్లాడారు....కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వెంటనే చార్జీషీట్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన వారి పై ఎలాంటి కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**ఎన్నికల అధికారి బి ఏడుకొండలు**



**తిరుమలయపాలెం, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామ చౌడమ్మ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలు మార్చి 2 వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి. ఏడుకొండలు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా ఏప్రిల్ 23, 24, 25 స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించబడతాయని, తదుపరి 26వ తారీఖున నామినేషన్లు పరిశీలించి నామినేషన్లకు అర్హులను ప్రకటిస్తామన్నారు. అనంతరం 27వ తారీఖున నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియతో నామినేషన్ దరఖాస్తుదారుల జాబితాను విడుదల చేస్తామన్నారు. మే 2 వ తారీకు ఎన్నికల జరిగిన వెంటనే పోలింగ్ కేంద్రంలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆయన అన్నారు. నామినేషన్లు దాఖలు కాని సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తామన్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన ముత్తయ్య, బోరా యలమంచి, వీరబోయిన వెంకన్న, వీరబోయిన దేవేందర్, గుండెబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లి పిల్లలు ఆరోగ్యం

**సూపర్వైజర్ సుజాత**



**కల్లూరు, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోనీ రఘునాథ్ గూడెం ప్రియాంక అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. చిరుధాన్యాలు ఆవశ్యకత గురించి తెలియజేశారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. లోప పోషణ లేకుండా చూడాలని పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే ఆరోగ్య లక్ష్మి భోజనం క్రమం తప్పకుండా తల్లులు పిల్లలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత, స్కూల్ టీచర్లు నవ్య, ఏఎన్ఎం ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు రేవతి, ప్రియాంక ఆశా వర్కర్లు సావిత్రి, శారద ఆయాలు తల్లులు పిల్లలు , గ్రామస్తులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి )

అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశానికి సంబంధించి భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదుచేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి మండలం తహసీల్దారి. కరుణశ్రీ, ఎంపిడివో. వేణుగోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి. రామదుగు వాణి, వివిధ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వివిధ శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! సమీక్ష సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ 02, 15 వ డివిజన్ల ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శనివారం ముఖ్య కార్యకర్తలతో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మనందరం కలిసికట్టుగా పనిచేయాలని రాహుల్ గాంధీని ప్రధానిని చేసి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కులను మనం కాపాడుకుందాం అని ఆ హక్కుల కోసం నిరంతరం పోరాడాలని దాంట్లో భాగంగానే ఈనాడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! అనే నినాదాన్ని తీసుకొని అభియాన్ యాత్రను రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహిస్తోంది దాంట్లో భాగంగానే మీరందరూ ప్రతి కార్యకర్త నుంచి ప్రతి ఒక్క నాయకుడు ఆ యొక్క డివిజన్లో ప్రత్యేకమైన సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలకు బీజేపీ చేస్తున్నా అరాచక పాలనను వివరించి మనందరం కలిసికట్టుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, షేక్ బేగం నాగులమీరా, పల్లెబోయిన భారతి చంద్రం,కమర్తపు మురళీ, నీరజ, రావూరి కరుణ సైదుబాబు, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, వీరయ్య గౌడ్, పర్వత శ్రీనివాస్, కాలువ నరసింహారావు, భూక్యా రమేష్, బండి నాగేశ్వరరావు, ఫరీద్ ఖాద్రి, సుగుణ,దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..




**తల్లాడ, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తల్లా రాణికి కల్యాణ లక్ష్మి చెక్కు మంజూరు అయింది. ఈ సందర్భంగా శనివారం తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ్ లక్ష్మి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, గోగుల రాఘువ, కోసూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వాహనాలు నడిపిన ఎనిమిది మంది మైనర్ల యొక్క తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల యొక్క తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేసి వాహనమును సీజ్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా బి. నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల రూపాయలు విధించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.

మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుబడితే శిక్షలు తప్పవని సూచించారు.

